www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 2 జనవరి 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

గొల్లవిల్లి పంచాయతీలో పింఛన్ల పంపిణీ


పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ శ్రీ దుర్గ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జనవరి 1 నుంచి ప్రభుత్వం పెంచిన పింఛన్లను గొల్లవిల్లి గ్రామ సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గొల్లవిల్లి పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.2,750 చొప్పున పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి పరమట సాయిబాబు, జొన్నాడ చిన్ని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో కానరాని సౌకర్యాలు

మూలకు చేరిన గాలినింపే యంత్రాలు

వినియోగదారులకు తప్పని ఇక్కట్లు

అంతంత మాత్రంగానే భద్రతా ప్రమాణాలు

చర్యలు చేపట్టని అధికారులు

ప్రజాశక్తి - మండపేట

పెట్రోల్ బంకులలో కనీస సౌకర్యాలు కానరాకపోవడంతో వినియోగదారులకు ఇక్కట్లు తప్పడంలేదు. బంకు యజమానులు నిబంధనలను గాలికొదిలి బంకుల్లో సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. బంకుల్లో వినియోగదారుల సౌకర్యాలపై ప్రభుత్వం దష్టి సారించకపోవడంతోనే భద్రతా ప్రమాణాలు కూడా అంతంత మాత్రంగానే ఉంటున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. కొన్ని బంకుల్లో కనీసం తాగునీటి సౌకర్యం కూడా ఉండటం వినియోగదారులు చెబుతున్నారు.

ఉచితంగా గాలి నింపాలి

నిబంధనల ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులోను గాలి నింపే యంత్రాలు ఉండాలి. కోరిన ప్రతి వినియోగదారునికి ఉచితంగా గాలి నింపాలి. కానీ కొందరు బంకు నిర్వాహకులు ఖర్చుతో కూడుకున్న పనిగా భావించి వాటిని ఏర్పాటు చేయడం లేదు. కొన్ని చోట్ల ఏర్పాటు చేసినా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం లేదు.గాలి మిషన్ మర్మమతులకు గురైందని అక్కడ పనిచేసేవారు చెబుతున్నారు.

పని చేయని పిఒఎస్ యంత్రాలు

డిజిటల్ లావాదేవిలపై అనాసక్తి పెద్దనోట్ల రద్దు తర్వాత నగదు కొరతను అధిగమించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేలా అన్ని పెట్రోల్ బంకుల్లో స్వైప్ (పిఒఎస్) మిషన్లను ఉపయోగించాలని స్పష్టం చేశాయి. అయితే పలు బ్యాంకుల్లో పిఒఎస్ యంత్రాలు పని చేయడం లేదు. కొందరైతే ఎటిఎం కార్డు లావాదేవీలను అసలే అంగీకరించట్లేదు. ఏమైనా అంటే పీవోఎస్ మిషన్ చెడిపోయిందని సమాధానమిస్తున్నారు. వినియోగదారులకు మెరుగైన వసుతులతో పాటు డిజిటల్ లావాదేవీలు అందుబాటులోకి తేవాలని వినియోగదారులు కోరుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. వాహనదారులు పెట్రోల్, డీజిల్ నాణ్యతపై అనుమానం వస్తే, తక్షణమే నివత్తి చేసే ఉపకరణాలు అందుబాటులో ఉండాలి. నాణ్యత నిర్ధారణకు ఫిల్టర్ పేపర్, డెన్సిటీ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఏమాత్రం అనుమానం వచ్చినా పౌరసరఫరాలశాఖ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలి. కానీ వాహనదారులకు ఆయా నిబంధనలపై అవగాహన లేకపోవడంతో బంకుల యాజమాన్యాల ఇష్టారాజ్యం నడుస్తోంది. అవగాహన ఉన్న వారు అడిగితే సమాధానం చెప్పేందుకు నిరాకరిస్తున్నారు.

కేశవరం పెట్రోలు బంకులో అధికారుల తనిఖీలు(ఫైల్)

మండపేటలోని పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టించుకుంటున్న వినియోగదారులు, జెడ్.మేడపాడు బంకులో పనిచేయని గాలినింపే యంత్రం(ఇన్‌సెట్)

అలంకారప్రాయంగానే అగ్నిప్రమాద నివారణ పరికరాలు

భద్రతా చర్యలు అంతంత మాత్రమే పెట్రోల్ బంకుల్లో భద్రతా చర్యలు అంతంత మాత్రంగానే దర్శనమిస్తున్నాయి. బంకుల్లో ఇసుక బకెట్లు, అగ్ని ప్రమాద నివారణ పరికరాలు అలంకార ప్రాయంగానే ఉంటున్నాయి. వాహనదారులు మాట అటు ఉంచితే బంకు నిర్వాహకులే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పెట్రోల్ పోస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫస్ట్ ఎయిడ్ కిట్లు కూడా ఎక్కడా కనిపించడం లేదు. కానరాని శౌచాలయాలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి బంకులో మరుగుదొడ్లతో పాటు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా షెడ్డు ఉండాలి. కానీ చాలా చోట్ల టాయిలెట్ సౌకర్యమే లేకపోవడంతో వినియోగదారులు ముఖంగా మహిళలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న స్వచ్ఛభారత్ కల సాకారం కాకుండా పోతోంది.

పట్టించుకోని అధికారులు

వినియోగదారుల నుంచి పిర్యాధులు అందినపుడే మాత్రమే అధికారులు హడావుడి చేస్తున్నారు తప్ప మిగిలిన సమయాల్లో పర్యవేక్షణ లేకపోవడంతో పెట్రోలు బంకు నిర్వాకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వినియోగదారులపై వాగ్వాదానికి దిగుతున్న సంఘనలు ఉన్నాయి. ఇటీవల కేశవరంలోని వినియోగదారుడి పిర్యాధుమేరకు అధికారులు తనికీలు చేపట్టారు. అయితే అన్ని బంకులలోను సౌకర్యాలు కానరావడంలేదని వినియోగదారులు చెబుతున్నారు.

వినియోగదారుల ఫిర్యాదు మేరకు చర్యలు

ఈ విషయంపై ఎమ్ఎస్ఒ సుబ్బరాజును వివరణ కోరగా ఆలమూరు తాలుకా పరిధిలోని మూడు మండలాల్లో ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట మండలాలలో 19 పెట్రోలు బంకులు ఉన్నాయని వీటిలో ఉచితంగా గాలి, తాగునీరు, మరుగుదొడ్ల తదితర సౌకర్యాలతోపాటు అగ్నిమాపక పరికరాలు ఉండాలి. లేనిచో వినియోగదారుల ఫిర్యాదుల మేరకు ఎపి పెట్రోలింగ్ యాక్ట్ 1980 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

రైతుల అభ్యున్నతికి చర్యలు

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా రైతుల అభ్యున్నతికై అన్ని విధాల చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయ రంగాన్ని లాభ సాటిగా మార్చే దిశగా అహర్నిశలు చర్యలు చేపడుతున్నామనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని తొలి ప్రాధాన్యతగా రైతు సంక్షేమాన్ని కాంక్షించి గోదావరికి జూలై, ఆగస్టు మాసాల్లో సంభవించిన భారీ వర్షాలు, వరదల మూలంగా ధవలేశ్వరం వద్ద బ్యారేజ్ గేట్లు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని మరమ్మతుల చేసేందుకు జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధుల నుంచి రూ.28.51లక్షల నిధులు విడుదలకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా 2023 నూతన సంవత్సరంలో ఆదివారం తొలి సంతకం చేశారు. ఈ మరమ్మతు పనులను ధవళేశ్వరం హెడ్‌వర్క్ కార్యనిర్వాహక ఇంజినీర్‌కి అప్పగించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మినరల్ ఫౌండేషన్ ద్వారా ధవలేశ్వరం బ్యారేజ్ పై ర్యాలీ, వాడపల్లి వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం బ్యారేజ్ పై పడిన గుంతలను పూడ్చి రోడ్డు వేయుటకు గాను రూ.29.50లకలు మంజూరు చేసి మరమ్మత్తు పనులను జిల్లా రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ కి అప్పగించామన్నారు. అదేవిధంగా జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధుల ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండపేటలో విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం టైలరింగ్, బ్యుటీషన్ కోర్సులకు సంబంధిం చి కంప్యూటర్లు ల్యాబ్ ఎక్విప్మెంట్ కొరకు రూ.18.70 లక్షలు శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తు లు అభ్యర్థన మేరకు మంజూరు చేశామన్నారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గంలో సిమెంట్ కాంక్రీట్ తో మురికి కాలువల డ్రైన్ల నిర్మాణానికి రాజోలు ఎమ్ఎల్ఎ రాపాక వరప్రసాద రావు అభ్య ర్థన మేరకు మినరల్ ఫౌండేషన్ నిధుల నుంచి నాలుగు చోట్ల సిసి డ్రైన్ల నిర్మాణం కొరకు రూ.20 లక్షలు మంజూరు చేశామన్నారు. పి.గన్నవరం ఎమ్ఎల్ఎ కొండేటి చిట్టిబాబు అభ్యర్థన మేరకు నియోజకవర్గ పరిధిలో సిసి డ్రైన్ల నిర్మాణం కొరకు రూ.20 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌బికెలకు పుష్కలంగా ఎరువుల సరఫరా

ప్రజాశక్తి - ఆలమూరు

ఆర్‌బికెలకు ఎరువులు పుష్కలంగా సరఫరా అవుతున్నాయని, రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని ఎడిఎ కె.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చింతలూరు ఆర్‌బికెలో ఎరువుల సరఫరా, వాటి నిల్వలను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ వరి సాగులో మూడు దఫాలుగా వాడే యూరియాను ఒకేసారి కొనుగోలు చేయవద్దన్నారు. ఈ ఆర్‌బికెకు 57 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని, ఇప్పటికే 30 టన్నుల యూరియా డిసెంబరు 2022లో రాగా, ఆదివారం 10 టన్నుల యూరియా వచ్చిందన్నారు. అలాగే వారానికి 10 టన్నుల యూరియా చొప్పున వచ్చేలా

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ నాగేశ్వరరావు

చర్యలు తీసుకున్నామన్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు. స్థానికంగా డిమాండ్ ఉన్నంత వరకు ఎరువులు ఆయా ఆర్‌బికెలకు వస్తూనే ఉంటాయన్నారు. ఆ మేరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని రైతులకు వివరించారు.

తొక్కిసలాటలో ముగ్గురు మరణించడం దారుణం

సిపిఎం నాయకుల సంతాపం

ప్రజాశక్తి -అమలాపురం

గుంటూరు టిడిపి సంక్రాంతి కానుక వస్త్రాల పంపిణీ తొక్కిసలాటలో ముగ్గురు చనిపోవడం పట్ల సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపింది. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముందస్తు చర్యలు తీసు కోవడంలో ఇంటెలిజెన్స్ వైఫల్యం కనిఎస్తున్నదని అన్నారు. మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. మృతుల కటుంబాలకు రూ.25 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కందుకూరు ఘటన మరువక ముందే గుంటూరులో ఘటన జరగడం నిర్వహణా లోపాన్ని తెలియచేస్తున్నదన్నారుఉ. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణలో పార్టీలైనా, సంస్థలైనా ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ప్రభుత్వం, పోలీసులు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'



మరో భారీ బ్యాంకింగ్ స్కామ్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అమలాపురం కామాక్షి దేవి ట్రస్టులో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలు ఒకొరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ఇళ్ల వద్ద సందడి నెలకొంది. పండ్లు, పూలు, స్వీట్లు, బేకరీలతో జనంతో కిటకిటలాడాయి. ఎక్కడచూసిన రంగురంగు ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. **అమలాపురం** అమలాపురం స్థానిక బ్యాంకు వీధి కష్ణారావు పేటలో కామాక్షి పీఠం మందిరం నందు కామాక్షి దేవి ట్రస్టులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా నూతన సంవత్సరం సందర్భంగా అనాధ బాల బాలిక లతో కేకు కట్ చేసి బాలలకు పంచారు. అనంతరం రామోజీ రావు ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు తొలుత కొంకాపల్లి రామకష్ణ నగర్ లో కుటుంబాలకు చెందిన పిల్లలతో కేకు కట్ చేసి బాలలకు పంచారు. అదేవిధంగా బాలలకు నోట్ బుక్స్ పెన్నులు, స్వీట్లు పంచారు. అనంతరం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి వికలాంగులకు పంచి పుస్తకాలు పెన్నులు, స్వీట్లు పంచారు.కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** నూతన సంవత్సరం 2023 ప్రారంభాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఇంటి వద్ద ఉదయం నుంచి అభిమానులు సందడి చేశారు. ఆయన అభిమానులు గజమాలలతోనూ సత్కరించి పూల గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పలువురు ప్రజా ప్రతినిధులు ఇళ్లు అభిమానులతో కిటకిటలాడాయి. ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇంటి వద్ద, అదేవిధంగా ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఇంటి వద్ద బిసి సంఘం నాయకులు గుత్తుల సూర్యనారాయణ బాబు ఇంటి అభిమానులు సందడి చేశారు. వైసిపి నాయకులు వాసంశెట్టి శ్యామ్ ఇంటి వద్దకు అభిమానులు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, వెంకటయ్య పాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, రవికుమార్, ఇళ్ళ సూర్యనారాయణ, పెట్ట శ్రీనివాసరావు, పిల్లి రాంబాబు, పంపన సుబ్బారావు, వాసంశెట్టి శ్యామ్, వెల్ల సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, అనసురి సాయిబాబు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ తమ నాయకులను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **మండపేట** మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 2023 నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. 2022 సంవత్సరానికి గుడ్ బై చెప్పిన ప్రజలు ఇళ్లను, కార్యాలయాలను రంగురంగుల ముగ్గులు, పూలతో అలంకరించి 2023 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. సంవత్సరం అంతా సుఖ సంతోషాలతో సాగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేశవరంలో ఎంపిపి కార్యాలయంలో ప్రముఖులు, అధికారులు ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసును కలిసి బొకేలు, మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారు మండల అభివద్ధి అధికారి ఐదం రాజు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు ఉన్నారు. **ఉప్పలగుప్తం** నూతన సంవత్సర వేడుకలను ఆదివారం మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సరిపల్లి ఆర్‌సిఎం చర్చిలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. **కపిలేశ్వరపురం** గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణకు, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణికి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రముఖ నాయకులకు, ఆయా పార్టీల శ్రేణులు, అభిమానులు పలువురు హాజరై స్వీట్లు, పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. వారి నివాసాల వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద న్యూ ఇయర్ కేకును కట్ చేసి కేకులు, స్వీట్లు ను అందజేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.

ఎంపిపికి శ్రీనివాస్‌కు మొక్క అందిస్తున్న మండపేట ఎంపిడిఒ తదితరులు


రామచంద్రపురంలో మంత్రి వేణును సత్కరిస్తున్న నాయకులు, అభిమానులు

ఉప్పలగుప్తం మండలం సరిపల్లిలో దుస్తుల అందజేస్తున్న సురేష్ బాబు

దాతకు చిత్రపటం అందిస్తున్న చైర్మన్

బాల బాలాజీ శాశ్వత అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి శాశ్వత అన్నదాన నిధికి ఆకుల పీర్ల స్వామి, విజయలక్ష్మి దంపతులు ఆదివారం రూ.10,116 ఆదివారం విరాళం అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎమ్‌కెటి.నాగవర ప్రసాద్ తెలిపారు. ధర్మారావు, తాయారమ్మ దంపతులు జ్ఞాపకార్థం ప్రతి ఏటా జనవరి1 న అన్నదానం జరపాలని కోరారు. దాతలకు ఆలయ చైర్మన్ చిట్టూరి రామకష్ణ స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేసి అభినందించారు.

వెంకన్నకు బంగారు నామము సమర్పణ

ఆత్రేయపురం వాడపల్లి వెంకటేశ్వర స్వామికి ఆదివారం రాజమహేంద్రవరానికి చెందిన తెలిదేవార శ్రీనివాస్, శ్రీదేవి దంపతులు సాయి శివ కౌశిక్ పేరున 115 గ్రాములు బంగారు నామాన్ని బహూకరించారు. నిత్య అన్నదాన ట్రస్ట్ కు నిడదవోలుకు చెందిన శ్రవణ్ కుమార్, గీత శివరంజని దంపతులు రూ. 10,116, యానాంకు చెందిన చెందిన ఎ.రత్నమాల రూ.25 వేలు, జంగారెడ్డి గూడెంకు చెందిన సత్తిబాబు కిషోర్, కుమారి దంపతులు రూ. 10,116 విరాళంగా అందించారు. వీరికి ఆలయం మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించారు. దాతలకు చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ముదునూరు సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాలు అందించారు.

విలువలకు అద్దం పట్టే పత్రిక 'ప్రజాశక్తి'

ప్రజాశక్తి-రామచంద్రపురం

విలువలకు అద్దం పట్టే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక అని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన నివాసం వద్ద ఆదివారం ప్రజాశక్తి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నిరంతరం ప్రజల పక్షాన వార్తలు రాస్తూ ప్రజాదరణ పొందిన ప్రజాశక్తి దినపత్రికను మంత్రి అభినందించారు కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు, వైసిపి నాయకులు ఇళ్ళ సూర్యనారాయణ. చెల్లుబోయిన నరేన్, వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారి, రవికుమార్. వాసంసెట్టి శ్యామ్ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం చేసే పత్రిక ..

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక అని రామచంద్రపురం నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు అన్నారు. ఆయన ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు పిల్లి రాంబాబు, మేడిశెట్టి రాంబాబు, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

సామాన్య ప్రజల సమస్యలకు ప్రజాశక్తి పత్రిక ఎప్పుడూ అండగా నిలుస్తుంది అని రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని అన్నారు. ఆమె కార్యాలయంలో ప్రజాశక్తి 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేగాయమ్మ పేట సర్పంచ్ అంబటి తుకారాం, ఎర్ర పోతవరం సర్పంచ్ పిల్లి రాంబాబు, వైసిపి నాయకులు గెద్దాడ సుబ్రహ్మణ్యం, .నెహ్రూ, ఎమ్. రాంబాబు, పలివెల మణి బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పొంగుతున్న డ్రెయినేజీలు

మోడరన్ కాలేజీ వీధిలో రోడ్లపై నిలిచిపోయిన మురుగునీరు

ప్రజాశక్తి- రామచంద్రపురం

పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. దీంతో పలుచోట్ల డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతూ ప్రజలకు ఇబ్బందిపడుతున్నాయి. మురుగునీరు రోడ్లపైకి రావడంతో ఈగలు, దోమలు పెరిగిపోతున్నాయని పట్నం వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 4వ వార్డులో మోడ్రన్ విద్యాసంస్థల వద్ద డ్రెయిన్ నిండిపోయి మురుగు రోడ్డు పైకి వస్తుంది. పట్టణంలో ఇంకా చాలా చోట్ల పరిస్థితులు ఇదే విధంగా ఉంది. చర్చి కాంపౌండ్ వెనక వీధులను పరిశీలిస్తే మురుగునీరు ప్రవహించకుండా నిలిచిపోయింది. వెంటనే డ్రెయినేజీలను ఆధునికీకరించాలని మురుగు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

చర్చి కాంపౌండ్ వెనుక వీధిలో డ్రెయిన్ పరిస్థితి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి వీర్రాజు

కళాకారులకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వండి

- ప్రజానాట్యమండలి విజ్ఞప్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

కళలనే నమ్ముకుని జీవితాన్ని గడిపి వృద్ధాప్యంలో ఆదుకునే వారు లేక ఎన్నో అవస్థలు పడుతున్న వృద్ధ కళాకారులకు ప్రతి నెల రూ.5 వేలు పింఛను ఇచ్చి ఆదుకోవాలని ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక వరహాలయ్యపేటలోని యానలపు సూర్యారావు భవనంలో సీనియర్ కళాకారుడు ముసిడిపల్లి పుల్లారావు అధ్యక్షతన జరిగిన ప్రజానాట్య మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా కళాకారులకు రూ3 వేలు మాత్రమే పింఛన్ ఇస్తున్నా రన్నారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతు న్నందున వృద్ధ కళాకారులు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. జీవిత చరమాంకంలో కళాకారులు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకుని పింఛన్ రూ.5 ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ కళాకారుడు దారపురెడ్డి కృష్ణ మాట్లా డుతూ ఆకర పింఛన్ దారులకు ప్రతి ఏడాది రూ 250 చొప్పున పింఛన్ సొమ్ము పెంచారని, వృద్ధ కళాకారులకు మాత్రం పింఛన్ పెంచలేదన్నారు. సీనియర్ కళాకారుడు మహపాతిన రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుత కళారూపాలను, కళాకారులను ఎవరూ ఆదుకునే పరిస్థితి లేదన్నారు. ఈ తరు ణంలో ప్రభుత్వం స్పందించి కళాకారులకు రూ.5 వేలు పింఛను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

పాస్టర్ రూబెన్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న దాతలు

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పెంకె వారి పేటలో న్యూ బేతెస్థ ప్రార్థన మందిరంలో సుమారు 50 మంది వృద్ధులకు పాస్టర్ డి.అభిషేక్ రూబెన్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమ తులు అందించారు. కార్యక్రమంలో డి.యాకోబు ,రూతమ్మ, మల్లాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంతం నానాజీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కరప మండల జనసేన నాయకులు

నానాజీకి కొండబాబు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కరప

కరప మండల సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ జనసేన నాయకుడు పంతం నానాజీ కి మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కరప మండల జనసేన పార్టీ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భోగిరెడ్డి గంగాధర్, యాళ్ల వి.వి. సత్య నారాయణ, బిరుదా వి.వి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సైనవరపు భవాని శంకర్, నాయకులు జిల్లెల ప్రసాద్, పవన్ కుమార్, గొల్లపల్లి శేఖర్ పాల్గొన్నారు.

బాల మందిరం శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మండలం మాధవ్ పట్నం జమున నగర్ కాలనీలో ఆదివారం సాయంత్రం బాలమందిరం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆంగ్ల లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ, బాల మందిరం కన్వీనర్ ఆంగర గోపాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలసాహిత్యం, గ్రంథాలయంలో చదివించి, పుస్తక సమీక్ష కథలు నిర్వహించారు. మంచిపనులు అనే కథను నాటకీకరణ గావించి ప్రదర్శించారు. చిట్టి ఊహలు బాలలపత్రిక రూపకల్పన కు ఎడిటోరియల్ టీమ్ ప్రణాళికను సిద్ధం చేశారు. తెలుగు 2023 నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులు నిర్వహించారు. సమయం సద్వినియోగం, స్మార్ట్ అనాలసిస్ అంశంపై కన్వీనర్ గోపాలకృష్ణ అవగాహన కల్పించారు. వచ్చే ఆదివారం రంగవల్లులు, చిత్రలేఖనం అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బాలమందిరం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంచి పనులు నాటికలో బాలమందిరం విద్యార్థులు

చదవడం మాకిష్టం...

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథా ల యంలో ఆదివారం పాఠశాల విద్యార్థులతో చదవడం మాకిష్టం - సండే స్టోరీ టైం కార్యక్రమంలో నీతి కథలను వివరించారు. కాకినాడ నగరంలోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు బి.హారిక, పి. ఎమిమేళ్ళమ్మ, నిఖిలేష్, బి. హసిని తదితర విద్యార్థినీ విద్యార్థులు కథలు చెప్పారు. లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ గాంధీ నగర్ శాఖ గ్రంథాలయంలో 45 వారాల నుంచి చదవడం మకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

గాంధీనగర్ గ్రంథాలయంలో స్టోరీ టైంలో విద్యార్థులు

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

జిల్లాలో 2,800 కొత్త రేషన్ కార్డులు

- ప్రజాశక్తితో డిఎస్ఒ ప్రసాదరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో కొత్తగా 2,800 రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రసాదరావు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులు తెచ్చిన విషయం విదితమే. దీనిలో భాగంగా 'ఇంటింటికీ రేషన్' పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎమ్‌డియు వాహనాల ద్వారా యువతకు ఉపాధి కల్పించి, లబ్ధిదారులకు ఇంటి వద్దనే నిత్యావసర సరుకుల పంపిణీ జరుగుతోంది. గడిచిన రెండేళ్లలో ఈ వాహ నాలు వీధి చివర క్యూ ఏర్పాటు చేసి అక్కడే సరఫరా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా అధికారులు పనిచేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం చేసేందుకు మండలానికి ఒక వాహనానికి రూట్‌మ్యాప్‌తో పాటు జిపిఎస్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర, జిల్లా కేంద్రాల నుంచి పర్యవేక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. కొత్త కార్డుల మంజూరు, ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతకు అమలు చేస్తున్న విధానాలు ఆయన మాటల్లోనే...

జిల్లాలో రేషన్ షాపులు ఎన్ని, ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు..?

జిల్లాలో 870 రేషన్ షాపులు ఉన్నాయి. ఎండియు వాహనాలు 364 ఉన్నాయి. రేషన్ కార్డులు 5,61,726 ఉన్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు ఉండేవి. ' ఇంటింటికి రేషన్ అమలు నేపథ్యంలో ఎండియు వాహనాలు అందుబాటులోకి రావటంతో లబ్ధిదారులకు ప్రతి నెలా సరుకులు ఇంటి వద్దకే అందిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు సమయం వృథా చేసు కోకుండా పోతున్నారు. పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు తాజాగా జిపిఎస్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు ప్రారంభించాం.

జిల్లాలో ఎన్ని వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రయోజనాలు ఏమిటి..?

మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండియు) పేరుతో ఇంటింటికీ రేషన్ అందించాలన్నారు. అయితే కొన్ని చోట్ల వాహనాన్ని ఒక్కచోటే నిలిపి లబ్ధిదారులను అక్కడకు పిలిచి పంపిణీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో రూట్ మ్యాపింగ్, జిపిఎస్ పరికరాలు అందుబాటులోకి తెచ్చాము. ప్రస్తుతం జిల్లాలోని 19 మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున సిసి కెమెరాలు, జిపిఎస్ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్ర, జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాల నుంచి పర్యవేక్షణ జరుగుతోంది. దీంతో పారదర్శకంగా పంపిణీ జరుగుతుంది.

జిపిఎస్ ఏర్పాటుతో ప్రయోజనాలు ఏమిటి..?

కార్డుదారుల ప్రాంతాలను ముందుగానే గుర్తించి వాటికి సంబంధించిన వివరాలు నమోదు చేస్తారు. ఎండియు వాహనం ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు అది నిక్షిప్తమవుతుంది. ఇతర ప్రదేశాల్లోకి వెళితే ఆన్‌లైన్‌లో తీసుకోదు. దీంతో ఎండియు ఆపరేటర్లు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. దీంతో ఒక్క బటన్ నొక్కగానే ఎండియు వాహనం ఎక్కడెక్కడికి వెళ్లిందన్న సమాచారం తెలిసిపోతుంది. దీంతో మరింత పకడ్బందీగా ఇంటింటికీ రేషన్ అమలు కానుంది. ఇది విజయవంతం అయితే రాబోయే రోజుల్లో అన్ని వాహనాలకు రూట్ మ్యాపింగ్, జిపిఎస్ పరికరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టనున్నాము.

జిల్లాలో కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి మంజూరు చేశారు. ఉచిత రేషన్ పరిస్థితి ఏంటి?

జిల్లాకి 2,800మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు. ప్రతి ఏటా జూన్, డిసెంబర్‌లో రెండు పర్యాయాలు కొత్త కార్డులు మంజూరు చేయటం జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల పిడిఎస్ బియ్యం లబ్ధిదారులందరికీ ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. బియ్యానికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఎండియు ఆపరేటర్లు బియ్యం సరఫరాకు ఒకసారి, పంచదార, కందిపప్పులకు మరో సారి వేలి ముద్రలు తీసుకుంటారు. అంత్యోదయ కార్డు లబ్ధిదారులు పంచదార కేజీకి రూ.13.50 మాత్రమే చెల్లించాలి. మిగిలిన కార్డు దారులు అరకేజీకి రూ.17 చొప్పున చెల్లించాలి. కందిపప్పుకు ఎప్పటిలానే కేజీకి రూ.67 చెల్లించాల్సి ఉంటుంది.

సిఎం పర్యటన సాగేదిలా...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 3న తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. 3వ తేదీ ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని సిఎం నివాసం నుంచి బయలుదేరి 10.10కి హెలికాప్టర్‌లో రాజమహేంద్రవరానికి బయలుదేరుతారు. మున్సిపల్ స్టేడియంలో హెలిప్యాడ్‌కు ఉదయం 11 గంటలకు చేరుకుంటారు. 11.10 గంటలకు బయలుదేరి ఉ.11.20కి ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు చేరుకుంటారు. 11.20 నుంచి మధ్యాహ్నం 1.10 వరకు వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక పెంపుదల, స్టాల్స్ సందర్శన, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. రూ.2,500 నుంచి రూ.2,750కి పెంచిన మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారు.అనంతరం ఆర్ట్స్ కళాశాల నుంచి మ.1.10కి బయలుదేరి హెలి ప్యాడు చేరుకుని మధ్యాహ్నం 1.40కి తిరుగుపయనమవుతారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు పంచాయతీ శివారు నూతనంగా వేర్పడిన జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. ఎప్పుడు విరిగి ఎప్పుడు రోడ్డుపై పడిపోతుందేనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభాన్ని మార్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

త్వరలో 9వ స్నాతకోత్సవం

-జెఎన్‌టియుకె వీసీ ప్రసాదరాజు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె 9వ స్నాతకోత్సవం ఫిబ్రవరి లేదా మార్చి నెలలో జరుగు తాయని ఉపకులపతి డాక్టర్ జివిఆర్ ప్రసాదరాజు తెలిపారు. ఉపకులపతి నివాస ప్రాంగణంలో ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ అకడమిక్ ఆడిట్, పిఆర్‌ఓ కె. సిహెచ్. సాయిబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వీసీ ప్రసాదరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెక్టార్ కె.వి. రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌డి డి.కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ అందరి సమిష్టి కృషి, సహాయ సహకారాలతో జెఎన్‌టియుకెను ఉన్నత శిఖరాలకు తీసుకువెళతానని తెలిపారు. యునిసెఫ్ కళాశాలకు 2022-23 విద్యా సంవత్సరానికి ఎన్‌బిఎ గుర్తింపు, యునిసెఫ్ కళాశాలకు 2022-23 విద్యా సంవత్సరానికి ఎఐసిటిఈ గుర్తింపు లభించిందన్నారు. ఈ ఏడాది ముఖ్యంగా జెఎన్‌టియుకె క్యాంపస్, యునిసెఫ్‌కి రూసా కింద రూ.. నిధుల నిర్మించనున్నా మన్నారు. జెఎన్‌టియుకె 9వ స్నాతకోత్సవాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలకు కలిపి నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) గుర్తింపునకు వెళ్లనున్నామ న్నారు. జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో సమావేశం ఉంటుందన్నారు. వర్సిటీలో నిర్మించనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ భవన నిర్మాణాన్ని సంవత్సరంలోగా పూర్తిచేస్తామని, స్టేడియం ప్రాంగణంలో రూ.4.5కోట్ల నిధులతో 30గదులతో నిర్మించనున్న అలూమ్ని సెంటర్ బిల్డింగ్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టా మన్నారు. అలూమ్ని సెంటర్ బిల్డింగ్ నిర్మాణానికి విదేశాలలో ఉన్న పూర్వ విద్యార్థులు రూ.2కోట్ల నిధులు అందజేస్తుండగా యూనివర్సిటీ నుండి మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసామన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకినాడ (యునిసెఫ్)లో నూతన కోర్సులు, విదేశీ విశ్వవిద్యాలయాలతో కలిసి సంయుక్తంగా నిర్వహించనున్న ఐసిపి కోర్సులలో ప్రవేశాలు పొందనున్న విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహాలు, అదనపు తరగతి గదులను అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. త్వరలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసరావుపేటలో మరికొన్ని పిజి కోర్సులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. యునిసెఫ్ కళాశాల క్యాంపస్ ను యునిసెఫ్ కళాశాలకు దీటుగా అభివృద్ధి చేపట్టేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. డైరెక్టర్ అకడమిక్ ప్లానింగ్ (డిపిపి) ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి నేషనల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (ఎన్‌ఈపి-2020)కు అనుగుణంగా యుజి, పిజి కోర్సులకు సిలబస్‌ను రూపొందించనున్నామని, త్వరలో జెఎన్‌టియుకె యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యునిసెఫ్)లో బిటెక్ సిఎస్‌ఈ (ఎఐ అండ్ ఎంఎల్) కోర్సు, ఎంఎస్‌సిలో డేటా సైన్స్ కోర్సు, ఎంబిఎలో హాస్పిటల్ మేనేజ్మెంట్ కోర్సులను ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, యునిసెఫ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకె డైరీని ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాదరాజు, రిజిస్ట్రార్ సుమలత, వివిధ విభాగాధిపతులు

మండలంలో 9,800 మందికి పింఛన్లు

పెరవలి : ప్రభుత్వం పెంచిన పింఛన్లు మండల లో సుమారు 9,800 మందికి ఇస్తున్నట్లు ఎంపిపి కె.సీతారాంప్రసాద్ తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో స్థానిక నాయకుల చేతుల మీదుగా ఆదివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. ఎంఎల్‌వి జి.శ్రీనివాసనాయుడు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పింఛన్ల పంపిణీ చేశారన్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మండపేట : స్థానిక బైపాస్ రోడ్‌లోని స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ లేఅవుట్‌లో పట్టణానికి చెందిన కె.సురేష్(26) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అర్ధరాత్రి మద్యం మత్తులో గొడవలు పడి హత్యకు గురై ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు స్థానిక నాలు వారి వీధిలో ఓ స్టూడియోలో ఫొటో గ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. ఆంధ్రాబ్యాంక్ వీధిలో నివసిస్తున్నాడు. ఘటనా స్థలాన్ని డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, సిఐ శివగణేష్, ఎస్ఐ అశోక్ పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి ఈ సంఘటన జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కార్మికుల హక్కుల కోసం పోరాడాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం రాజమహేంద్రవరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆటోమొబైల్ ఇండస్ట్రియల్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఇఫ్టూ నాయకులు నందూరి సతీష్ అధ్యక్షతన బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీలో ఆదివారం జరిగింది. ఈ సభలో వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా నెమలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నందూరి సతీష్, చల్ల ఆదినారాయణ జనరల్ సెక్రెటరీగా కాగితి జోజి సహాయ కార్యదర్శిగా సబ్బం శ్రీహరి, జమ్ము నవీన్, కోశాధికారిగా మేడపాటి ప్రసాద్ రావును ఎన్నుకున్నారు.

'కొండాలమ్మ'కు బంగారు కవచం బహూకరణ

ప్రజాశక్తి - కడియం

వేమగిరిలోని కొండాలమ్మ తల్లికి స్వర్ణాలంకరణ కవచం, మకర తోరణాలను ఆర్‌ఎస్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంకిరెడ్డి సుబ్బరాజు ఆదివారం బహూకరించారు. రెండేళ్ల క్రితం ఈ ఆలయాన్ని సుబ్బరాజు పునర్నిర్మించారు. ఆలయ ప్రాంగణాన్ని సుందరీకరణ కూడా చేపట్టారు. ఆలయ ప్రాంగణంలోనే అర్చకులకు సౌకర్యవంతంగా గృహసౌకర్యం నిర్మిస్తున్నారు. అర్చకులు కొత్తూరి సతీష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోపాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సూరపురెడ్డి జానకిరామ్, అల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కవచ అలంకరణలో అమ్మవారు

వృద్ధులకు, వితంతువులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - గోపాలపురం

చిట్యాలలో క్రీస్తు మినిస్ట్రీస్ ప్రార్థనాలయంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేశారు. ఆదివారం నిర్వహించిన ఈ వేడుకల్లో వైసిపి నాయకులు ఎ.శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బి.వెంకటరావు, సుధీర్, ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేసిన శ్రీనివాసరెడ్డి

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-చాగల్లు

నిడదవోలు- చాగల్లు మధ్య బ్రాహ్మణ గూడెం రైల్వే స్టేషన్ దగ్గరలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని నిడదవోలు జిఆర్‌పి హెచ్‌సి డి.శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణ గూడెం రైల్వే స్టేషన్ దగ్గరలో సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారి పడి గాయాలతో మరణించాడన్నారు. మృతుడు నీలం, తెలుపు, ఎరుపు చిన్న గడులు కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్, నలుపు రంగు ప్యాంట్ ధరించాడన్నారు. మృతుని కుడి చేయి మోచేయి కింద భాగంలో సోని ఇంగ్లీష్ అక్షర పచ్చబొట్టు, కుడి చేతికి స్టీలు కడియం ఉన్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు, సెల్ నెంబర్లు 94401 750730, 70133 60296 కు ఫోన్ చేసి తెలపాలన్నారు.

పలు చోట్ల క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం 2023 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండపేట కేశవరంలో ఎంపిపి కార్యాలయంలో యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు ఆదివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. సౌకర్యాలు వినియోగించుకుని మెరుగైన విద్యా బోధనకు ఉపాధ్యాయులు వారి వంతుగా కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం.త్రినాధరావు, కార్యదర్శి తాడి శ్రీనివాసు, కోశాధికారి శివన్నారాయణ, గంటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** బాల బాలాజీ శెట్టిబలిజ సంఘం అప్పనపల్లి 2023 క్యాలెండర్ ను ఆలయ సహాయ కమిషనర్ ఎమ్‌కెటి.నారా వర ప్రసాద్ ఆవిష్కరించారు. ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అటు యాత్రికులు, ఇటు ప్రజలు, ఉద్యోగులు బాల బాలాజీ ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో పాటు సిరిసంపదలు కలిగి ఆనందమయ జీవనం సాగించాలన్నారు. సంఘం అధ్యక్షులు బొక్కా పెద్దిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి మాజీ ఛైర్మన్ మెట్లేటి శ్రీనివాస్ (ఎమ్ఎస్), మాజీ సర్పంచ్ బొంతు సూర్య భాస్కరరావు, పాటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మట్టా సిద్ధార్థ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా గౌతమ్, హరి బాబు, పిల్లి రామ్‌బాబు, మట్టి వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భీమా కోరేగాం విజయోత్సవ చరిత్రను వివరించారు. ప్రతి ఏటా జనవరి 1న భీమా కోరేగాంను జ్ఞప్తికి తెచ్చుకోవాలన్నారు. **ఉండ్రాజవరం**ఎపిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను తాడిపర్రు (శ్రీవిఎస్‌ఆర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటిపల్లి సత్యనారాయణ ఆదివారం ఆవిష్కరించారు. డైరీ, జిఒల పుస్తకం, వాల్, టేబుల్ క్యాలెండర్లను ఉండ్రాజవరం మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కౌన్సిలర్ కోల రామ ప్రసాద్ సోదరికి, ఉపాధ్యాయులకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సర్ సిఆర్.రెడ్డి బిఇడి కళాశాల మాజీ ప్రిన్సిపల్ టి.వి.భీమేశ్వరరావు, ఉపాధ్యాయులు వి.సూర్యనారాయణ, ఎం.శ్రీనివాస్, షేక్ నాగూర్ మీరాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి శ్రీనివాసు

బాలబాలాజీశెట్టిబలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అమలాపురంలో క్యాలెండర్‌ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపర్రులో ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి
పిఠాపురం వారి కోర్టులో
హెచ్.ఎం.ఓ.పి.నెం. 101/2022

పిటీషన్:
కల్లూరి లావరాజు @ లోవరాజు ...పిటీషనరు
మరియు
శ్రీమతి కల్లూరి గాయత్రి @ జాగు గాయత్రి ...రెస్పాండెంటు

టు: శ్రీమతి కల్లూరి గాయత్రి @ జాగు గాయత్రి, భర్త: కల్లూరి లోవరాజు, తండ్రి: జాగు కాశీ విశ్వనాధం, వయస్సు 25 సం॥లు, హిందూ, గృహిణి, డో.నెం. 3-115, కొత్తపేట, చేబ్రోలు గ్రామం, గొల్లప్రోలు మండలం, పిఠాపురం జె.సి.జె.సి.లిమిట్స్

పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.లో పైన తెలిపిన రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపించినను బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పిటీషనరు మీపై దాఖలు చేసిన పై నెంబరు గల హెచ్.ఎం.ఓ.పి. పై కోర్టులో ది. 04-01-2023 తేదిన వాయిదా అయి ఉన్నది. మీకు ఏమైనా అభ్యంతరము ఉన్న ఎడల ఆ తేదీ ఉదయం గం॥ 10॥30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి అభ్యంతరాలు తెలియజేయవలసినది. తెలియ జేయనిచో ఎక్స్‌పార్టీగా మీకు వ్యతిరేకముగా కోర్టు వారు తీర్మానించబడునది. ఇది శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది.

వాయిదా తేది: 04-01-2023

కీర్తి హరనాథ్‌బాబు
అడ్వకేట్, పిఠాపురం.

In the Court of the IInd Additional Senior Civil Judge : Kakinada.
O.S.No.114/2021

Between:
Chokka Prakash ...Plaintiff
And
Vaddi Nooka Raju ...Defendant

To.
Vaddi Nookaraju, S/o.Kannayya, Aged 50 Yrs, R/o.Ramanakkapeta, U.Kothapalli Mandal, E.G. Distict.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.20-1-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.10-30 ని॥లకు, పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ యొక్క గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Gandi Srinu, Advocate, Kakinada. Cell: 9705735337

In the Court of the IInd Additional Senior Civil Judge : Kakinada.
H.M.O.P.No.243/2022

Between:
Yandamuri Durga Prasad ...Petitioner
And
Smt.Yandamuri Ambika ...Respondent

To.
Smt.Yandamuri Ambika, W/o.Durga Prasad, Hindu, Aged 30 Yrs, House Wife, R/o.D.No.46-8-14, Jagannaickpur, Kakinada, E.G.Dist.

రెస్పాండెంట్ అయిన మీపై వివాహము రద్దు చేయమని కోరుతూ పిటీషన్ దాఖలు చేసి యున్నారు. సదరు కేసులో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.19-1-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.10-30 ని॥లకు, పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Gandi Srinu, Advocate, Kakinada. Cell: 9705735337